RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :11 - సంచిక 338 - పేజీలు : 8- వెల : రూ : 3- ఆదివారం 28 , ఏప్రిల్ 2024

## హై లైట్స్

### తెలంగాణలో వేడి పరిస్థితులు..!



హైదరాబాద్ – వాస్తవ తెలంగాణ :తెలంగాణ రాగల ఐదురోజుల్లో వడగాలులు వీస్తాయని.. మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. శనివారం తేమతో కూడిన పరిస్థితులు ఏర్పడుతాయని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఏర్పడుతాయని చెప్పింది .ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో తేమ పరిస్థితులు ఉంటాయని పేర్కొంది. అలాగే ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. సోమవారం నుంచి బుధవారం వివిధ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది.

### తెలంగాణలో చిత్రవిచిత్ర సంఘటనలు..



హైదరాబాద్ –వాస్తవ తెలంగాణ :బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్నారు. ఇవాళే ఎక్స్ ఖాతా తెరిచిన కేసీఆర్.. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను ప్రస్తావిస్తూ ట్వీట్లు చేస్తున్నారు. మహబూబ్ నగర్ పర్యటనలో ఉన్న కేసీఆర్ కరెంట్ కోతలపై ట్వీట్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో చాలా చిత్రవిచిత్రమైన సంఘటనలు జరుగుతున్నాయి. నేను గంట క్రితం మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలతో కలిసి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో భోజనం చేస్తున్నప్పుడు రెండు సార్లు కరెంటు పోయింది. ప్రతి రోజు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కరెంటు పోవడం లేదని ఊదరగొడుతున్నారు. నాతోపాటు ఉన్న మాజీ ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాల్లో రోజుకు పదిసార్లు కరెంటు పోతున్నదని ఈ సందర్భంగా నాకు చెప్పారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ పరిపాలనా వైఫల్యానికి ఇంతకన్నా గొప్ప నిదర్శనం ఏముంటుంది? రాష్ట్ర ప్రజలు, మేధావులు ఆలోచించాలి అని కేసీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

**అందరు బాగుండాలి**
**అందులో మనం ఉండాలి**



### ఎన్నికల ముందు అభయహస్తం..

# ఇప్పుడు భస్మాసురహస్తం

**కేటీఆర్.**



హైదరాబాద్ – వాస్తవ తెలంగాణ : రేవంత్ రెడ్డి ఇంఛార్జీగా ఉన్న రెండు చోట్లా కాంగ్రెస్ ఓడుతుంది.. ఎన్నికల ముందు అభయహస్తం.. ఇప్పుడు భస్మాసురహస్తం రేవంత్ నైజం..అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రుణమాఫీ అని డిసెంబర్ 9 వరకు మోసం 1 చూపించారు.. ఇప్పుడు ఆగస్ట్ 15లోపు రుణమాఫీ అంటూ మోసం 2 చూపిస్తున్నారు.. అంటూ కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. శనివారం మీడియాతో చిట్‌చాట్‌లో ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. రాష్ట్రంలో కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ఉందని%ొ%కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండేదని ప్రజలు అనుకుంటున్నట్లు కేటీఆర్ చిట్‌చాట్‌లో తెలిపారు. మల్లారెడ్డి చాలా తెలివైన నేత అన్నారు కేటీఆర్. ఈటలను మునగ చెట్టు ఎక్కించి కింద పడేయం ఖాయన్నారు. కేరళలో వాపక్షాలను తిడుతున్న రాహుల్‌గాంధీ%ొ% మిగతా రాష్ట్రాల్లో వాళ్లతోనే ఎందుకు ఫ్రెండ్‌షిప్ చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు ఓ విధానం అంటూ ఉందా అని సెటైర్లు వేశారు కేటీఆర్. అలాగే కాంగ్రెస్ నేతలు తెలివి తక్కువ మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.144 రోజుల్లోనే కేసీఆర్ ఉంటే బాగుండని అందరూ తలుచుకుంటున్నారనని.. కేసీఆర్ రాష్ట్ర రాజకీయాల్ని శాసించే రోజు త్వరలోనే వస్తుందంటూ కేటీఆర్ పేర్కొన్నారు. ప్రాంతీయ పార్టీలే బీజేపీ రాజకీయాలకు చెక్ పెడుతున్నాయన్నారు. కడియం చేసిన ద్రోహం తీరని గాయమన్నారు. ఒకే కేసులో అరెస్టైన కేజ్రీవాల్ మంచివారు, కవిత చెడ్డవారా? కాంగ్రెస్‌కు ఓ విధానం అంటూ ఉందా? అంటూ ప్రశ్నించారు. కవిత అరెస్ట్ కరెక్టే అనడం చూస్తుంటే వాళ్లను ఏమనాలో అర్థం కావట్లేదన్నారు. భడే భాయ్, చోటే భాయ్‌కి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

### రెండో విడత

# పోలింగ్ ప్రశాంతం



*సార్వత్రిక ఎన్నికల సమరంలో రెండో విడత పోలింగ్ ముగిసింది. పలుచోట్ల స్వల్ప ఉద్రిక్తతలు మినహా ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయింది. రెండో విడత ఎన్నికల్లో భాగంగా దేశంలోని 13 రాష్ట్రాలు, పలు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 88 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరిగింది. ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. ఛత్తీస్‌గఢ్‌లోని పలు సమస్యాత్మక ప్రాంతాల్లో 3 గంటలకే పోలింగ్ ముగించారు. సమయం ముగిసినప్పటికీ పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లలో వేచి ఉన్నవారికి ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. ఈ మొత్తం స్థానాల్లో సాయంత్రం 5 గంటల వరకు 61 శాతం పోలింగ్ నమోదైనట్లు ఈసీఐ చెబుతోంది. కేరళ, పశ్చిమ బెంగాల్‌లోని కొన్ని పోలింగ్ బూత్‌లలో ఈవీఎంలలో లోపాలు, బోగస్ ఓట్లతో కొన్ని ఇబ్బందులు తలెత్తాయి. మరోవైపు, ఉత్తర్‌ప్రదేశ్‌లోని మథుర, రాజస్థాన్‌లో బన్స్‌వారా, మహారాష్ట్ర, త్రిపురలోని పర్భానిలలో పలు గ్రామాల్లో వివిధ కారణాలతో ఓటర్లు పోలింగ్‌ను బహిష్కరించి నిరసన తెలిపారు. సాయంత్రం 5గంటల వరకు త్రిపురలో అత్యధికంగా 77శాతం ఓటింగ్ జరిగింది. అస్సాంలో 70.66 శాతం, బిహార్‌లో 53.03, ఛత్తీస్‌గఢ్ 72.13, జమ్మూకశ్మీర్ 67.22, కర్ణాటక 63.90, కేరళ 63.97, మధ్యప్రదేశ్ 54.83, మహారాష్ట్ర 53.51, మణిపుర్ 76.06, రాజస్థాన్ 59.19, త్రిపుర 77.53, ఉత్తరప్రదేశ్ 52.74, పశ్చిమబెంగాల్ 71.84 శాతం చొప్పున పోలింగ్ నమోదైంది. మూడో దశ ఎన్నికలు 12 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లోని 94 నియోజకవర్గాల్లో మే 7న జరగనున్నాయి. దీని కోసం రేపటి నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు ఆయా పార్టీల నేతలు. ముఖ్యంగా కాంగ్రెస్, బీజేపీలు హోరాహోరీగా ప్రచారాన్ని నిర్వహిస్తోంది. మోదీ దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రచిస్తున్నారు. ఇదే తరుణంలో రాహుల్, ప్రియాంక గాంధీలు ఎన్నికల ప్రచారంలో వివిధ లోక్ సభ నియోజకవర్గాల్లో వేర్వేరుగా పాల్గొని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇలా మొత్తం ఏడు దశల్లో సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత జూన్ 4న ఓట్ల లెక్కింపు జరగనుంది.*

### వైఎస్ఆర్‌సీపీ

# మేనిఫెస్టో విడుదల




వైఎస్ఆర్‌సీపీ మేనిఫెస్టోను పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విడుదల చేశారు. తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ మేనిఫెస్టోను ఆవిష్కరించారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం దాకా అమలు చేయడం జరిగిందన్నారు జగన్. మేనిఫెస్టోను పవిత్ర బైబిల్, ఖురాన్, భగవద్గీతగా భావించి అమలు చేస్తున్నామన్నారు. ఇతర పార్టీల్లాగా అలవికాని హామీలు, ఆచరణ సాధ్యం కాని పథకాలకు తమ మేనిఫెస్టోలో చోటు లేదన్నారు జగన్. అక్కాచెల్లెమ్మలకు, అవ్వాతాతలకు, రైతులకు, కార్మికులు, యువత, విద్యార్థులకు మేనిఫెస్టోలో సమాన ప్రాధాన్యత కల్పించామన్నారు. ఉన్న పథకాలకు కొనసాగిస్తూ ఇచ్చే నిధుల పెంచుతూ, సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసేలా మేనిఫెస్టో రూపకల్పన చేశామన్నారు. అమ్మఒడి, పెన్షన్లు, రైతు భరోసా, చేదోడు నిధులను పెంచారు. అలాగే యువతకి ఉపాధి అవకాశాలపైనా ప్రత్యేక ఫోకస్ పెట్టామన్నారు. అమలు చేయలేని హామీలిచ్చి ఆపేసేకంటే.. చేసేది స్పష్టంగా ప్రజలకు చెప్పే అజెండాతో మేనిఫెస్టోను ప్రకటిస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తెలిపారు. ప్రజల నమ్మకాన్ని ఒమ్ముకాకుండా అన్ని వర్గాలు అదరించేలా మేనిఫెస్టోను రూపొందించడం జరిగిందన్నారు. మేనిఫెస్టోలో లేని అంశాలను సైతం అమలు చేస్తామన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో ఒక్క హామీ అన్న అమలు చేశారా? అని జగన్ ప్రశ్నించారు. ముఖ్యమైన హామీలతో చంద్రబాబు సంతకం పెట్టి గతంలో ఇదే కూటమి ప్రజలను మోసం చేసిందని గుర్తు చేశారు. గతంలో ఉన్న రుణమాఫీ, డ్వాక్రా రుణాలను చంద్రబాబు ఎగ్గొట్టారన్నారు. సింగపూర్‌ను మించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని, ప్రతీ నగరంలోనూ హైటెక్ సిటీ లాంటివి సాఫ్ట్‌వేర్ కంపెనీలు తీసుకువస్తామని అబద్ధాలు చెప్పారన్నారు. కనీసం ప్రత్యేక హోదా అంశాన్ని కూడా పట్టించుకోకుండా.. అదేమైనా సంజీవనా? అంటూ వెటకారంగా మాట్లాడారు. విశ్వసనీయత లేనప్పుడు రాజకీయాలు చేయడం ఎందుకు? రాజకీయ నాయకుడంటే.. తాను చనిపోయాక ప్రతీ ఇంట్లో తన ఫొటో, పేదవాడి గుండెల్లో మనం ఉండాలనే తాపత్రయం ఉండాలని సీఎం జగన్ అన్నారు.

మేనిఫెస్టోలోని ముఖ్యాంశాలు

4

### వైసీపీ మేనిఫెస్టోను

# టీడీపీ కాపీ కొడుతోంది'

**. మాజీ మంత్రి పేర్ని నాని..**



అమరావతి – వాస్తవ తెలంగాణ బీ 2014లో చంద్రబాబు మేనిఫెస్టోలో చెప్పిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు మాజీ మంత్రి పేర్ని నాని. తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. 2014లో చంద్రబాబు మేనిఫెస్టో పేరుతో ప్రజలను మోసం చేశారన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని అమలు చేసి చూపించారని కొనియాడారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లోనూ చెప్పిన హామీలను అమలు చేశారని చెప్పారు. చంద్రబాబు మరోసారి కూటమిగా జతకట్టి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. గత వైసీపీ మేనిఫెస్టోలోని అంశాలను కాపీ కొట్టి సూపర్ 6, సూపర్ 10 పేరుతో మరోసారి ప్రచారానికి తెరలేపారన్నారు. 2019లో లాగానే 2024లో కూడా మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. అలివిగాని హామీలను చెప్పలేనన్న సీఎం జగన్ చెప్పిన ప్రతి విషయానికి కట్టుబడి ఉంటారని పేర్కొన్నారు పేర్ని నాని. గతంలో నవరత్నాలు పేరుతో 9 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన సీఎంజగన్ ఈసారి కూడా అదే ఎజెండాతో ముందుకు వెళుతున్నారని తెలిపారు.

## ఈ నెల 29న గాంధీభవన్ లో
# కురుమల ఆత్మీయ సమ్మేళనం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గొంగడి, కురుమ రుమాలుతో సత్కరించిన జేఏసీ నాయకులు నేతలు







- కురుమల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్లు ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

వాస్తవ తెలంగాణ ఉప్పల్ ఏప్రిల్ 27 తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో శనివారం కురుమ జేఏసీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసి గొంగడి, కురుమ రుమాలుతో ఘనంగా సత్కరించారు. ఈ నెల 29 సోమవారం గాంధీ భవన్ లో నిర్వహిస్తున్న కురుమల ఆత్మీయ సమ్మేళనం , హైదరాబాద్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మొదటి అధ్యక్షులు, హైదరాబాద్ కర్ణాటక గాంధీ, గాంధీ భవన్ స్థాపకులు కొల్లూరు మల్లప్ప చిత్రపటం ఆవిష్కరణకు ఆహ్వానించారు. ఆయా కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్లు ముఖ్యమంత్రి చేతుల మీదుగా తెలంగాణ కురుమ జే ఏ సీ నాయకులు ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రెటరీ కొత్త కురుమ శివకుమార్ కురుమ, హై కోర్టు న్యాయవాది,రాష్ట్ర కురుమ సంఘం కార్యదర్శి గొరిగె మల్లేష్ కురుమ,కురుమ సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు తూముకుంట అరుణ్ కుమార్ కురుమ,ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ నాయకులు మంత్రి సుభాష్ కురుమ లండన్,కురుమ జే ఏ సీ, ఓయూ జే ఏ సీ నాయకులు కొంగల పాండు కురుమ పాలమూరు,నల్గొండ జిల్లా కురుమ సంఘం నాయకులు మంత్రి రవీంద్రనాథ్ కురుమ, తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వన్నాడి రమేష్ కురుమ,మేడ్చల్ జిల్లా కురుమ యువ నాయకులు గొరిగె జశ్వంత్ కురుమఆస్ట్రేలియా తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి మరొకరికి ప్రాణం పోయండి

- కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్







హబ్సిగూడ, ఏప్రిల్ 27 (వాస్తవ తెలంగాణ ):హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వారి డాక్టర్ భరత్ సౌజన్యంతో డివిజన్లోని గోఖలే నగర్ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. సుమారు 50 మంది దాతలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ మాట్లాడతూ వేసవికాలంలో రక్తపు నిలువలు చాలా తక్కువగా ఉంటాయని ఇప్పుడు మీరు ఇచ్చే రక్తం ఎంతోమంది అభాగ్యలకు ఆసరా అవుతుందని అన్నారు. మీరిచ్చే రక్తం వేరొకరికి జీవితం , ఒకరి దానం-మరొకరి ప్రాణం, రక్తదానం చేయండి ప్రాణదాతలుకండి అన్నారు. దాతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కక్కిరేణి హరీష్, సంజయ్ పటేల్, న్యాలకొండ సుమన్ రావు ,చెల్లోజు ఎల్లాచారి, గడ్డం సాయికిరణ్, దారం వెంకటేష్ గుప్తా, చింతకింది ప్రవీణ్, రమేష్ నాయక్ భరత్ ,శశి కుమార్ ,బొడ్డుపల్లి వెంకటేష్ ఇతర దాతలు మరియు ట్రస్ట్ ప్రతినిధులు , ప్రసాద్, అనిత శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు

# కారే రావాలంటున్నారు మనసారే కావాలంటున్నారు నాచారం ప్రజలు

## - నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్







నాచారం, ఏప్రిల్ 27 (వాస్తవ తెలంగాణ ):పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సావర్కర్ నగర్, బాబా నగర్, హనుమాన్ నగర్, రామ్ రెడ్డి నగర్, నాచారం విలేజ్, కౌండిన్య నగర్, కుమ్మర్బస్తీలలో గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం ముమ్మరంగా చేయడం జరిగింది. ఈ ప్రచారంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజిని రెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ తో కలిసి ఎన్నికల ప్రచారం చేయడం జరిగింది. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే నాయకులని నమ్మవద్దని ఎన్నికలు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల మధ్య ఉండే నాయకులైన రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుపై ఓటు వేయాలని తెలియజేశారు. స్థానికంగా కార్పొరేటర్ బిఆర్ఎస్ పార్టీ నుండి ఉన్నారు. శాసనసభ్యులు కూడా బండారి లక్ష్మారెడ్డి ఉన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న ఎలాంటి అభివృద్ధి పనైనా తక్షణమే చేయగలిగిన సమర్థులు కాబట్టి వారికి మద్దతు తెలిపి కారు గుర్తుపై ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డి ని పార్లమెంటుకు పంపాలని కోరారుతెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాబా నగర్ లో జెండా అభ్యర్థి సతీమణి రాగిడి రజిని రెడ్డి ఆవిష్కరించారు. ర్యక్రమంలో నాచారం డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఉద్యమకారులు మహిళా నాయకులు కాలనీ సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్యాట్మింటన్ కోర్ట్ ని ప్రారంభించిన ఎంపీఆర్



ఉప్పల్, ఏప్రిల్ 27 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ భాగాయత్ లో ఎలైట్ గేమర్స్ గారేజ్ అద్వర్యం లో బ్యాట్మింటన్ కోర్ట్ ని ముఖ్య అతిదిగా విచ్చేసి ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎలైట్ గామెర్స్ నిర్వాహకులు సురేష్ విజయ్ భాస్కర్ , నర్సయ్య ,బీమా నాయక్ ,ప్రభాకర్ ,సురేష్ ,విప్లవ్ రెడ్డి ,రాకేష్ నాయక్ ,యది రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ
## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







ఉప్పల్, ఏప్రిల్ 27( వాస్తవ తెలంగాణ ): బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శనివారం ఉప్పల్ కమాన్ వద్ద ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని బిఆర్ఎస్ పార్టీ జెండాను ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజ్ గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీ రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఉప్పల్ డివిజన్ పలు కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేసీఆర్ హయంలో జరిగిన సంక్షేమ కార్యక్రమాలు రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకు దోహదపడతాయని అన్నారు. స్థానికుడైన మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించి మల్కాజిగిరి పార్లమెంట్ అభివృద్ధికి పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పట్నం సునీత మహేందర్ రెడ్డి ని గెలిపించాలని ఎండి రఫిక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతల ప్రచారం





రామంతపూర్, ఏప్రిల్ 27 ( వాస్తవ తెలంగాణ ): కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కోసం ఎన్నికల ప్రచారం బాగంగా ఉప్పల్ నియోజకవర్గం ఇన్చార్జ్ మందమల్ల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ పరిధిలోని కెసిఆర్ నగర్ పరిసర ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. చేతి గుర్తు పై ఓటు వేసి గెలుపు కోసంప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎండి రఫీక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలో ఐదు గ్యారెంటీలను అమలు చేస్తున్న కాంగ్రెస్కు ప్రజలు మద్దతు ప్రకటించి సునీత మహేందర్ రెడ్డిని రేపటి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి పిసిసి ప్రతినిధి మొహమ్మద్ తోఫిక్ , ఏ బ్లాక్ ప్రధాన కార్యదర్శి సుర్వి మురళి గౌడ్ , రామంతపూర్ డివిజన్ ఎలక్షన్స్ ఇంచార్జ్ జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్, నామ్ రాజిరెడ్డి , రామంతాపూర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సంధ్యారాణి , రామంతాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సందీప్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు గరిక సుధాకర్ , ఎస్సీ సెల్ అధ్యక్షులు ముత్యాల బాబు, బీసీ సెల్ అధ్యక్షులు సతీష్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రుద్రాల నరసింహ , మొగిలి లింగం, పూస సత్తయ్య , యాకర్ స్వామి , రామంతాపూర్ అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు జంగయ్య, కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ షఫీక్, భాస్కర్ , లఘుసాని శ్రీనివాస్ గౌడ్, పబ్బు గణేష్, మహిళా కాంగ్రెస్ నాయకులు గాయత్రి గౌడ్ , అంబిక ముదిరాజ్, మెంగా శోభ, మాధవి, మధు జంగయ్య, విజయ్, మైనార్టీ నాయకులు మహమ్మద్ అజీజ్ ఖాన్, మమ్మ షకీల్, కాశమల్ల శంకర్, మహేష్ ముదిరాజ్, నరసింహ సుధాకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## షిర్డీ సాయిబాబా ఆలయంలో రజతోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలు-ఈనెల 28 నుంచి 30 వరకు.

### -శ్రీ షిర్డీ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు







ఉప్పల్, ఏప్రిల్ 27( వాస్తవ తెలంగాణ ): శ్రీ షిర్డీ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ లోని ధర్మపురి కాలనీలో వెలసిన శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో మూడు రోజుల పాటు రజతోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ నెల 28 నుంచి30 వరకు మూడు రోజుల పాటు ఈ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. 28 న ఆదివారం చవితి మూల నక్షత్ర సమయాన ఉదయం 5 గంటలకు సాయిబాబా కాకడ హారతితో బ్రహ్మోత్సవాలు మొదలవుతాయని ట్రస్టు బాధ్యులు ప్రెసిడెంట్ ఎం మధుకర్ రెడ్డి సాయిబాబా గుడిలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వివరాలను తెలియజేశారు. శ్రీ షిరిడి సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ధర్మపురి కాలనీ సాయిబాబా ఆలయ నిర్మాణం ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు అయిందని వారు తెలియజేశారు. విశేష పూజల అనంతరం ధ్యాన పూర్వక అష్టోత్తర కలశారధన, సహస్ర ఘటారాధన పూజలు జరుగుతాయి. తర్వాత 108 ద్రావ్యాద్రి కళశాలతో సాయిబాబాకు అభిషేకం జరుగుతుంది. అనంతరం లక్ష్మీ గణపతి హోమం, సరస్వతి మంత్ర హోమం, సర్పదోష నివారణ హోమం, సంపూర్ణ నవ గ్రహ హోమం, నక్షత్ర శాంతి హోమం, మహా సుదర్శన హోమం జరుగనున్నాయి. మధ్యాహ్నం ప్రసాద వితరణ కార్యక్రమం వుంటుంది. సాయంత్రం సర్పదోష సామూహిక పూజ, అమ్మ వారికి లక్ష పుష్పార్చన వుంటాయి. మరుసటి రోజు సోమవారం ఈ నెల 29 చవితి నాడు గోపూజ, అష్టోత్తర శతకలశారాధన, పరిచార దేవతా హోమాలు నిర్వహించబడతాయి. సాయంత్రం పరివార దేవతా హోమాలు జరుగుతాయి. రాత్రి శివుణికి లక్ష బిల్వార్చన పూజలు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలలో మూడో రోజు, ఆఖరు రోజైన 30 తేదీన సాయిబాబా వారికి సహస్ర ఘటాభిషేకం జరుగుతుంది. అనంతరం సద్గురు సాయినాథ హోమం, ఆంజనేయస్వామి హోమం, మహా పూర్ణ హారతి నిర్వహిస్తారు. మధ్యాహ్నం మహా కుంభాభిషేకం జరుగుతుంది. సాయంత్రం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం జరిపిస్తారు. సాయంత్రం ఆరు గంటలకు సాయి బాబా వారికి సామూహిక భస్మార్చన కావిస్తారు. అనంతరం సాయిబాబాకు పల్లకి సేవ, ఊరేగింపు పూజలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరగనున్న బ్రహ్మోత్సవాలకు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని సాయిబాబా సేవలో పాల్గొనాలని ట్రస్ట్ కోరుతోంది.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పి సురేందర్ గౌడ్, బి పరమేష్ కుమార్, పి వేణుగోపాల్, జనరల్ సెక్రటరీ పి రామారావు, ట్రెజరర్ ఎం మాణిక్ ప్రభు, జాయింట్ సెక్రెటరీ లు ఎం రత్న వేలు, టి భాస్కర్ రెడ్డి, మెంబర్స్ కె వి ఎస్ ఎల్ ఎన్ గుప్తా, కె ఎస్ ఎన్ మూర్తి, జి అనూప్ కుమార్, కే శ్రీనివాస్, డి రఘు నందన్, టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## నెమలి మల్లమ్మకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మల్లాపూర్, ఏప్రిల్ 27 (వాస్తవ తెలంగాణ):అనారోగ్యంతో మరణించిన మల్లాపూర్ కి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నెమలి రవి అమ్మ నెమలి మల్లమ్మ మృతదేహానికి నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, ఏప్రిల్ 27 (వాస్తవ తెలంగాణ):భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏఎస్ రావు నగర్ డివిజన్ టి ఎస్ ఐ ఐ సి కాలనీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మల్కాజ్గిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి , డివిజన్ అధ్యక్షులు కాసం మైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రచార కార్యక్రమంలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## అలరించిన రస రమ్య తరంగిణి నృత్య ప్రదర్శనలు





ఉప్పల్, ఏప్రిల్ 27( వాస్తవ తెలంగాణ):ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం హానృత్యోదయ కూచిపూడి డాన్స్ అకాడమీ వారు ప్రముఖ నాట్య గురువులు డాక్టర్ ప్రసన్న రాణి జన్మదినం పురస్కరించుకొని హావారి శిష్య ప్రశిష్యులు హా "రస రమ్య తరంగిణి" నృత్య ప్రదర్శనలతో నిర్వహించారు. వినాయక కౌతం, గోవర్ధన గిరిధారి, కళింగ నర్తన, జాలరులు కురియగా, జతిస్వరం, జనుత శబ్దం, కొలువైతివారంగా సాయి, భామాకలాపం, అష్టలక్ష్మి , నవదుర్గలు మొదలైన అంశాలను స్వాతి, హాశ్లోక, పూర్ణిక, మనవి , వర్ష, లక్ష్య, అక్షయ, సుస్మిత , గాయత్రీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. ప్రముఖ నాట్య గురువులు డాక్టర్ ఎస్ పి భారతి ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

## ఉప్పల్ విద్యార్థి మెరుగు మహేష్ కు ఉస్మానియా బహుమతి






ఉప్పల్, ఏప్రిల్ 27 ( వాస్తవ తెలంగాణ ): ఉస్మానియా విశ్వవిద్యాలయం 107 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జరిగిన సాంస్కృతిక పోటీలలో ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఏ. తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి మెరుగు మహేష్ తన ఏకపాత్రాభినయానికి ప్రథమ బహుమతి సాధించాడు. శుక్రవారం సాయంత్రం ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఠాగూర్ ఆడిటోరియం/ ప్రేక్షకాగారంలో తక్ష-2024 పేరుతో జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో తన బహుమతిని అందుకున్నాడు. బహుమతి సాధించిన కళాశాల విద్యార్థి మెరుగు మహేష్ ను ప్రిన్సిపాల్ డా.జి.సునీత అభినందించారు. బృంద నృత్యాలు, బృందగానం పోటీలలో కూడా మెరుగైన ప్రదర్శనలు ఇవ్వడం ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో మరింత ఎత్తుకు ఎదగాలని కళాశాల సాంస్కృతిక సమన్వయ కర్త జల్దా విశ్వనాథ్ కుమార్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డా.ఎన్.రాజశ్రీ, అధ్యాపకులు డా.జి.తిరుపతయ్య, కె.గీత, డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్. చంద్రసాగర్ రావు తదితర అధ్యాపక బృందం విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## ఓజిలి మండలంల పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కిలివేటి సంజీవయ్య:



సూళ్లూరుపేట డివిజన్- వాస్తవ తెలంగాణ ప్రతినిధ: సూళ్లూరుపేట నియోజకవర్గం ఓజిలి మండలం లో గుర్రంకొండ 'సగుటూరు 'కర్ర బల్లవోలు'రావిపాడా' ఆర్మీనుపాడు' పునేపల్లి' నెమల్లపూడి' గ్రద్ద గుంట' గ్రామాలలో ఎన్నికల ప్రచారం లో భాగంగా నాయకులతో కలిసి పర్యటిస్తూ 2019 సంవత్సరము ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీలను ఇంటింటికి వెళ్లి పథకాలు గురించి వివరిస్తూ ఒక మనిషికి రెండు ఓట్లు ఇస్తారు. తిరుపతి పార్లమెంటు వైఎస్ఆర్సిపి అభ్యర్థి మధ్యల గురుమూర్తి సూళ్లూరుపేట వైఎస్ఆర్సిపి అభ్యర్థి కిలివేటి సంజీవయ్య అను మా ఇద్దరికీ ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. సంజీవయ్యను వినుగుంట గ్రామపంచాయతీ లో గ్రామ ప్రజలు సాలవులతో గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. మే 13 వ తారీకు జరగనున్న ఎన్నికలలో ఫ్యాను గుర్తులకు ఓట్లు వేసి జగనన్నకు తోడుగా ఉంటామని అక్క చెల్లెలు భరోసా ఇచ్చారు. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చేరుతున్నాయా లేదా. అని ప్రజలను అడగడం జరిగింది. ప్రతిపక్షాలు ఎన్ని ఆరోపణలు చేసిన వాటిని వినకుండాప్రజలు ఎన్నికల కురుక్షేత్రానికి సిద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు' కార్యకర్తలు' మహిళలు. అభిమానులు పాల్గొన్నారు.

## కోడ్ అమలు ను అత్యంత జాగ్రత్తగా పరిశీలించాలి





### -జిల్లా కలెక్టర్ శ్రీయం హరి నారాయణన్

నెల్లూరు. ఏప్రిల్ 27(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతున్నందున కోడ్ అమలు ను అత్యంత జాగ్రత్తగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ శ్రీయం హరి నారాయణన్ సంబంధిత అధికారులు ఆదేశించారు. స్టార్ క్యాంపెనర్లు ప్రచారానికి వస్తున్నందున కోడ్ ఉల్లంఘన జరగకుండా నిశితంగా పరిశీలించాలన్నారు. శనివారం అయన జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇంటిలిజెన్స్ విభాగం మద్యం డంప్ లు ఎక్కడున్నాయో గుర్తించి సీజ్ చేయాలన్నారు. ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి, ఎక్స్పెండిచర్ టీములు తనిఖీలు ముమ్మరం చేసి సీజర్ల మీద దృష్టి పెట్టాలన్నారు. చెక్ పోస్టుల దగ్గర ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, ఆటోలు ,ద్విచక్ర వాహనాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నెల్లూరు జిల్లాలో విధులు కేటాయించబడిన వారు మే ఒకటో తేదీలోగా పోస్టల్ బ్యాలెట్ కోసం ఫామ్ 12 అందజేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ కోసం అనువైన పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణ పొందిన వారిని వినియోగించుకోవాలన్నారు.ఈ సమావేశంలో %ం%. లవన్న నోడల్ అధికారులు బాపురెడ్డి ,వెంకట్రావు ,పద్మావతి, అనిత రాణి, ఎస్ రాజు ,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సీపీ
# మేనిఫెస్టో విడుదల

రెండు పేజీల మేనిఫెస్టోను ఆవిష్కరించిన వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి
- ఉన్న పథకాలకు కొనసాగిస్తూ ఇచ్చే నిధుల పెంపు
- భారీ హామీలు కాకుండా.. చేసేదే చెప్తామనేలా మేనిఫెస్టో
- సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసేలా రూపకల్పన
- అమ్మఒడి, పెన్షన్లు, రైతు భరోసా, చేదోడు నిధుల పెంపు
- యువతకి ఉపాధి అవకాశాలపైనా ప్రత్యేక ఫోకస్
- రెండు విడతల్లో పెన్షన్ రూ.3,500 దాకా పెంపు
- అమ్మ ఒడి, విద్యాకానుక, మహిళలకు వైఎస్సార్ చేయూత తదితర పథకాల కొనసాగింపు
- వైఎస్సార్ చేయూత రూ.75 వేల నుంచి రూ. లక్షా 50 వేలకు పెంపు
- అమ్మ ఒడి రెండు వేలకు పెంచుతాం. రూ. 17వేలు చేస్తాం. తల్లుల చేతికి రూ.15 వేలు.
- వైద్యం, ఆరోగ్యశ్రీ విస్తరణ
- వైఎస్సార్ కాపు నేస్తం నాలుగు దఫాల్లో 60 వేల నుంచి లక్షా 20వేలకు పెంపు
- నాలుగు దఫాల్లో ఈబీసీ నేస్తం 45 వేల నుంచి లక్షా 5 వేల రూపాయలకు పెంపు
- వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.3 లక్షల రుణం
- వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా కొనసాగింపు
- అర్హులై ఇళ్ల స్థలాలు లేనివాళ్లందరికీ ఇళ్లు.. ఇళ్ల పట్టాల కొనసాగింపు
- నాలుగు దఫాల్లో ఈబీసీ నేస్తం 45 వేల నుంచి లక్షా 5 వేల రూపాయలకు పెంపు
- వైస్సార్ రైతు భరోసా రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంపు.. కౌలు రైతులకు కూడా రైతు భరోసా వర్తింపు
- మత్స్యకార భరోసా కింద ఐదు విడతల్లో రూ.50 వేలు అందజేత- వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.3 లక్షల రుణం
- ఆటోలకు ట్యాక్సీలు కొనుగోలు చేసేవారికి వడ్డీ రాయితీ. ఆటోలకు, ట్యాక్సీలకు వచ్చే ఐదేళ్లలో రూ.50 వేలు
- వాహన మిత్రను ఐదేళ్లలో రూ.50 వేల నుంచి లక్ష రూపాయలకు పెంచుతాం
- లారీ డ్రైవర్లు, టిప్పర్ డ్రైవర్లకు కూడా వాహన మిత్ర వర్తింపు.. రూ. 10 లక్షల వరకు ప్రమాద బీమా
- చేనేతలకు ఏడాదికి రూ.24 చొప్పున, ఐదేళ్లలో రూ.లక్షా 20 వేలు
- వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా కొనసాగింపు
- లా నేస్తం కొనసాగింపు
- అర్హులై ఇళ్ల స్థలాలు లేనివాళ్లందరికీ ఇళ్లు.. ఇళ్ల పట్టాల కొనసాగింపు
- నాడు-నేడు..ట్యాబ్‌ల పంపిణీ కొనసాగింపు, 2025 నుంచి ఒకటో తరగతి ఐబీ సిలబస్
- ప్రతీ నియోజకవర్గంలో స్కిల్ హబ్.. జిల్లాకో స్కిల్‌డెవలప్‌మెంట్ కాలేజీ.. తిరుపతిలో స్కిల్ యూనివర్సిటీ
- స్విగ్గీ, జొమాటో లాంటి డెలివరీ కంపెనీల్లో పని చేస్తున్న గిగా సెక్టార్ ఉద్యోగులు ప్రమాదవశాత్తూ మరణిస్తే వైఎస్సార్ బీమా వర్తింపు
- ఉద్యోగులకు వైసిపి మ్యానిఫెస్టోలో కీలక హామీని ప్రకటించిన సిఎం జగన్.
- ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు విదేశీ విద్యా స్కీం కింద తీసుకున్న రుణంపై వడ్డీ ప్రభుత్వం చెల్లిస్తుంది.
- ప్రభుత్వంలో పని చేస్తున్న 25 వేళ లోపు జీతం తీసుకుంటున్న అప్కాస్, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు అయిన 350000 అన్ని పథకాలు వర్తింపు.

## కోటంరెడ్డి నేనూ సేమ్ టు సేమ్ కోటంరెడ్డికి బాలయ్య కితాబు




నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):,దేశ వ్యాప్తంగా తనకున్న అభిమానుల్లో రూరల్ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కూడా ఒకరని, ఆయన కూడా నాలాగే అని%ౌ% ముక్కు సూటిగా%ౌ% ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడుతారని నందమూరి భాలకృష్ణ అన్నారు. శుక్రవారం రాత్రి నెల్లూరులో భాలకృష్ణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్ లో జరిగిన బహిరంగ సభలో భాలకృష్ణ ప్రసంగించారు. ప్రసంగం చివర్న నెల్లూరు ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, సిటీ ఎమ్మెల్యేగా పొంగూరు నారాయణను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తర్వాత రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. శ్రీధర్ రెడ్డి కూడా నా అభిమాని, నాలాగే ముక్కు సూటిగా ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడుతారు. కోటంరెడ్డి, తాను మనసులో ఏది దాచుకునే రకం కాదని, కుండ బద్దలు కొట్టాల్సిందేనని కోటంరెడ్డికి కితాబునిచ్చారు. ఆ లక్షణాలే కోటంరెడ్డిని రెండు సార్లు అసెంబ్లీకి పంపాయన్నారు. ఈ దఫా కూడా కోటంరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని బాలయ్య రూరల్ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.


## బాలయ్యను కలిసిన విపిఆర్, నారాయణ, బీద.




నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):నెల్లూరులో ఎన్నికల ప్రచారం కోసం వచ్చి గత రాత్రి నెల్లూరులోని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఇంట్లో బస చేసిన హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటులు నందమూరి భాలకృష్ణతో శనివారం ఉదయం పలువురు భేటీ అయ్యారు. నెల్లూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు సిటీ అసెంబ్లీ అభ్యర్థి పొంగూరు నారాయణ, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రలు బాలయ్యను కలిశారు. వేమిరెడ్డి, నారాయణ కాసేపు బాలయ్యతో ముచ్చటించారు. జిల్లా రాజకీయాలపై చర్చించారు. అనంతరం బాలయ్య ప్రచారం కోసం వెంకటగిరికి బయలుదేరి వెళ్లారు.

## ఆర్ డి టి సంస్థ పేద విద్యార్థులకు ఉచిత విద్యకై ఆర్ డి టి సెట్-2024 కు అవకాశం కల్పించిన సంస్థ.పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోండి.










ఆలూరు ఏప్రిల్ 27 వాస్తవ తెలంగాణ న్యూస్:- ఆలూరుఆర్డిటి సంస్థ సిబ్బంది శనివారం తెలియజేయడం ఏమనగా ప్రస్తుతం పదవ తరగతి నందు ఉత్తీర్ణులైన విద్యార్థులకు సంస్థ తరుపున శుభాకాంక్షలు. మార్చి 2024 నందు పదవ తరగతి నందు పాసైన విద్యార్థులు ఆర్ డి టి సెట్-2024 కు దరఖాస్తు చేసుకోవటానికి సంస్థ అవకాశం కల్పించింది. స్టేట్ సిలబస్ వారు 500 ఆపైన మార్కులు వచ్చిన వారు అర్హులు. మరియు సి బి.ఎస్.ఇ (సెంట్రల్ సిలబస్) విద్యార్థులు 420 ఆపైన మార్కులు వచ్చిన వారు ఆర్ డి టి సెట్ కు అర్హులు. కావున( 04.05.2024 ) తేదీ లోపు వాళ్ళ ఏరియా ఆర్. డి.టి కార్యాలయాని కి వచ్చి దరఖాస్తు చేసుకోవాలి. ఇందుకు గాను టెన్త్ క్లాస్ మార్క్స్ కార్డ్, హాల్ టికెట్, విద్యార్థి ఆధార్ కార్డ్, తండ్రి ఆధార్ కార్డు, తల్లి ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికేట్, రేషన్ కార్డ్, కులము మరియు ఆదాయం సర్టిఫికేట్, నాలుగు పాస్ ఫోటోలు తీసుకురావాలి. బాల బాలికల వారి తల్లిదండ్రులలో ఒక్కరు తప్పక రావాల్సి ఉ ంటుంది అని ఆర్ డి టి సంస్థ వారు తెలియజేశారు. అదేవిధంగాఎస్ సి మరియు ఎస్ టి కమ్యూనిటీ పిల్లలు ఏ పాఠశాల నందు చదివినను అర్హులు. బిసి మరియు ఓసి కమ్యూనిటీకి చెందిన పిల్లలు కేవలం ప్రభుత్వ పాఠశాల నందు చదివిన వారు మాత్రమే అర్హులు. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పిల్లలు ఇందుకు అర్హులు. ఇతర ప్రభుత్వ ఉద్యోగులు ఇందుకు అర్హులు కారు. పరీక్ష తేదీ : 19.05.2024 కావున 500 ఆపైన మార్కులు సాధించిన వారు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలూరు ఏరియా టీం లీడర్ హనుమంతప్ప తెలియజేశారు.

## బద్ది పోచమ్మ దేవాలయం దర్శించుకున్న కార్పోరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు





రామంతపూర్, ఏప్రిల్ 27( వాస్తవ తెలంగాణ ):రామంతపూర్ నెహ్రు నగర్ బద్ది పోచమ్మ ఆలయంలో గత మూడు రోజుల నుండి విగ్రహాల ప్రతిష్ట గణపతి, శివుడు, నంది, సూర్య భగవానుడు, అమ్మవారు, నాగదేవత, సుబ్రహ్మణ్యం స్వామి, పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం బద్ది పోచమ్మ దేవాలయం నెహ్రు నగర్ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో జరిగినది.శనివారం కొత్తగా ప్రతిష్టించబడ్డ విగ్రహాలను రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు దంపతులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ముత్తినేని జగదీష్ , తుటు నరసింహ , తాళ్ల బాలకృష్ణ గౌడ్, కొంపల్లి ఉపేందర్, బొడ్డుపల్లి ముత్యాలు, సంకూరి కుమారస్వామి తదితరులు పాల్గొని దర్శించుకున్నారు.

## పీర్జాదిగూడలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




పీర్జాదిగూడ -వాస్తవ తెలంగాణ : బీఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పిర్జాదిగూడ 25వ డివిజన్ లో ఘనంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అనంతరం మల్కాజిగిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీ రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ఇంటిఇంటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు..ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వివిధ డివిజన్ల అధ్యక్షులు కార్యదర్శులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పెద్దలు, మహిళలు, పార్టీ శ్రేణులు, యువకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలూరు లో వైసీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలి బూత్ కమిటీ ఈ సమావేశంలో పరిశీలకులు తెరనకల్ సురేందర్ రెడ్డి.





ఆలూరు ఏప్రిల్ 27 వాస్తవ తెలంగాణ న్యూస్:ఆలూరు నియోజకవర్గం వైసిపి పార్టీ కార్యాలయం నందు బూత్ కమిటీ సభ్యుల సమావేశానికి ముఖ్య అతిథులుగా వైస్సార్సీపీ ఆలూరు అసెంబ్లీ అబ్జర్వర్, కర్నూల్ జిల్లా జేసీఎస్ కో ఆర్డినేటర్ తెర్నకల్ సురేంద్రరెడ్డి , బుషినే చంద్రశేఖర్ . సురేంద్రరెడ్డి మాట్లాడుతు గ్రామాలలో అభివృద్ధి జరగాలంటే మళ్లీ సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి గెలిపించుకో వాలని వైఎస్సార్సీపీ ఆలూరు నియోజకవర్గ పరిశీ లకుడు తెర్నేకల్ సురేందర్ రెడ్డి అన్నారు. బూత్ కమిటీ మెంబర్స్, ఎంపీపీలు, సర్పంచులు, జేసీఎస్ మండల కన్వీనర్లు, వైఎస్సార్సీపీ నాయ కులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ పార్టీ విజయానికి నాయకులు, కార్య కర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. గ్రామాలలో ఇంటింటి ప్రచారం చేసి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు , వేయించి ఎమ్మెల్యే అభ్యర్థి బుసినె విరుపాక్షిని ఎంపీ అభ్యర్థి బి వై రామయ్య ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి మారయ్య, తెర్నకల్ సర్పంచ్ అరుణ కుమార్,కర్నూల్ జిల్లా పంచాయతీ రాజ్ అధ్యక్షులు ,వైస్సార్సీపీ పార్టీ మండల నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు టిడిపి అభ్యర్థి వీరభద్ర గౌడ్ విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. - హనుమంత రెడ్డి.



ఆలూరు ఏప్రిల్ 27 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బి.వీరభద్రగౌడ్ ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో అంగాస్కల్ గ్రామ టీడీపీ యువ నాయకులు హనుమంతరెడ్డి , కమ్మరచేడు మహేంద్ర రెడ్డి, చాకలి మహాదేవ , ఆధ్వర్యంలో మీటింగ్ పెట్టుకోవడనికి కారణం వీరభద్ర గౌడ్ గెలుపుకోసం కృషి చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా కృషిచేసి మన ప్రియతమ నాయకుడు వీరభద్ర గౌడును అత్యధిక మెజారిటీతో గెలిపించుకొనటానికి మనమంతా కష్టపడాలి సమయం ఎక్కువ లేదు కావున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు రాత్రి పగలు అనకుండా ప్రచారం లో నిమగ్నమై ఓటర్లను తెలుగుదేశం పార్టీ రెండు సైకిల్ గుర్తుకు ఓటు వేసి విధంగా కృషి చేయాలని ఆయన సమావేశానికి హాజరైన తెలుగుదేశం నాయకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మరకట్టు సర్పంచ్ ఎల్లప్ప , మనేకుర్తి సర్పంచ్ దేవేంద్ర ,కమ్మరచేడు దేవేంద్ర, డీలర్ వెంకటేష్ ,ముసనపల్లి సోమూలింగా, బెండకాయ అయ్యాలి , అరికేర రాముడు, డీలర్ శేఖర్, ఉరుకుందు,అంగాస్కల్ వెంకటేష్, బాలరాజు, అరికేర ఆంజనేయులు,కమ్మరచేడు కుమార్ రాముడు, గదిలింగా, కుమార్,అశోక్,కొమ్ము రామంజి,ఈ ప్రోగ్రాంను విజయవంతం చేసినందుకు అందరికి ధన్యవాదాలు.

# ఎన్నికల ఓట్ల లెక్కింపుకు అవసరమైన కౌంటింగ్ కేంద్రాలు స్ట్రాంగ్ రూముల సిద్ధం - కలెక్టర్ :



నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ): నెల్లూరు, సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపుకు అవసరమైన కౌంటింగ్ కేంద్రాలు స్ట్రాంగ్ రూములను సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ అన్నారు. శనివారం నెల్లూరు రూరల్ మండలం కనపర్తిపాడులోని ఇందిర ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ సెంటర్లను జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపులు నిర్వహించడానికి ఇందిర ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో నార్త్ బ్లాక్ లో నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, కోవూరు, కావలి, ఉదయగిరి, కందుకూరు, ఆత్మకూరు నియోజకవర్గాల సంబంధించి కౌంటింగ్ మరియు స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేశామన్నారు. సౌత్ బ్లాకులో సర్వేపల్లికి సంబంధించి కౌంటింగ్ సెంటర్ ను స్ట్రాంగ్ రూమును ఏర్పాటు చేశామన్నారు. సాధారణ ఎన్నికల కౌంటింగ్ నిర్వహించ డానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల కౌంటింగ్ ప్రణాళికను సాధారణ పరిశీలకు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికలసాధారణ పరిశీలకులు రామ్ కుమార్ గౌతమ్, నితిన్ సింగ్ బదూరియా, ట్రైనీ కలెక్టర్ సంజన సిన్హా, నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ,జిల్లా ఎస్.పి ఆరిఫ్ హాఫీస్, అదనపు ఎస్పి సౌజన్య, తహశీల్దార్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉదయగిరిలో టిడిపి ఇంటింటి ఎన్నికల ప్రచారం



ఉదయగిరి - వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి పట్నంలోని బ్రాహ్మణు వీధి షామీషా విధి లలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాకర్ల సురేష్ కు మద్దతుగా పట్నానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ రియాజ్ గూడూరు వెంకటేశ్వరరావు సందాని తదితరులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కూటమిని ఆదరించాలని కోరారు సూపర్ సిక్స్ పథకాలు అమలు కావాలంటే చంద్రబాబు సీఎం కావాలన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# కంఠమహేశ్వర స్వామి ప్రతిష్టా కార్యక్రమములో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం వాస్తవ తెలంగాణ:ఖమ్మం జిల్లా: ఖమ్మం నగరంలోని 15 డివిజన్ పుట్టకోట గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంఠమహేశ్వర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కంఠమహేశ్వర గౌడ సంఘం ఆధ్వర్యంలో పుట్టకోటలో ఏర్పాటు చేశారు. కాటమయ్య విగ్రహ ఏర్పాటు కారణంగా డివిజన్ మొత్తం పండుగ వాతావరణం నెలకోంది. కాటమయ్య విగ్రహ ఏర్పాటు చేయడం తనకు చాలా సంతోషంగా ఉందని అందరూ కంఠమహేశ్వర దీవెనలతో ప్రజలందరూ చల్లగా ఉండాలని తుమ్మల ఆకాంక్షించారు. కాటమయ్య విగ్రహ ఏర్పాటు సందర్భంగా ఖమ్మం నగరంలోని మారు మూల ప్రాంతాల నుండి పుట్టకోటకు లో తండోప తండాలుగా ప్రజలు తరలి వచ్చారు. కంఠమహేశ్వర విగ్రహ ఏర్పాటుకు వచ్చిన ప్రజలందరికీ గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సైదారావు, కంఠమహేశ్వర గౌడ సంఘం వారి కమిటీ సభ్యులు సమస్యలు గౌడ్ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# భవిష్యత్తును ఆలోచించి పాలించే ముఖ్యమంత్రి జగన్

## బీసీ సంఘాల జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఎమ్మెల్యే మేకపాటి ఆధ్వర్యంలో బీసీల ఆత్మీయ సమావేశం.







ఆత్మకూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):రాష్ట్ర భవిష్యత్తును ఆలోచించి ప్రజలందరికి సంక్షేమాభివృద్ధిని అందించాలనే సంకల్పంతో వ్యవహరించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని, అలాంటి వ్యక్తిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని బీసీ సంఘాల జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని శ్రీధర్ గార్డెన్స్ లో నియోజకవర్గ స్థాయి బీసీల ఆత్మీయ సమావేశం శనివారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వాల కాలంలో లీడర్లు బాగుపడ్డారని, జగన్మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు బాగుపడుతున్నారన్నారు. సొంత మామను వెన్నుపోటు పొడిచి చంద్రబాబు అధికారంలోకి వచ్చారని సీఎం జగన్మోహన్ రెడ్డి తన సొంత ఛరిష్మాతో రాష్ట్ర ప్రజలు అందరిని పాదయాత్రతో పలకరించి వారి ఆదరాభిమానాలతో ముఖ్యమంత్రి అయ్యారన్నారు. ఆయన పాలనకు తిరుగులేదని అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించే ఆయన పాలనను మరోసారి తీసుకురావాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. బీసీలకు జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేశారని, 12 మంది ఎంపీలుగా, 48 మందికి రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా పోటీ చేసేందుకు అవకాశం ఇచ్చిన ఘనత ఆదర్శ ముఖ్యమంత్రి ఆయనేనని కొనియాడారు. సీఎం ముందుచూపుతో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను నాడు-నేడు పథకంలో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడంతో పాటు ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టారన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బీసీ, దళిత విద్యార్థులు ఇంగ్లీషు మీడియం చదివేందుకు అవకాశం కలిగి వారికి ఉజ్వల భవిష్యత్ ఏర్పడనుందన్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి కార్పొరేట్ పాఠశాలల్లో చదివించే బాధ తల్లిదండ్రులకు తగ్గడంతో ఆర్థిక భారం తప్పిందన్నారు.రాజ్య సభ సన్యులు బీదా మస్తాన్ రావు మాట్లాడుతూ మూడేళ్ల క్రితమే పార్లమెంటులో బీసీల రిజర్వేషన్ల బిల్లు ప్రతిపాదించేలా తమను ప్రోత్సహించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అనంతరం రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేటాయించాలని కేంద్రానికిప్రతిపాదించింది వైఎస్ జగన్మోహన్ రెడ్డేనన్నారు. రూ.2 లక్షల కోట్లతో బీసీల కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని కేంద్రానికి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు లేఖను ఇచ్చామన్నారు. సీఎం సామాజిక న్యాయం పాటించేలా రాష్ట్రంలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలయ్యేందుకు కృషి చేస్తున్నారన్నారు. కులగణన చేపట్టాలని నిర్ణయించింది దేశంలో బీహార్ తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమేనన్నారు. 54 కార్పోరేషన్లు ఏర్పాటు చేసి ఆయా వర్గాలకు మేలు జరిగేలా సీఎం కృషి చేస్తున్నారన్నారు. 11 రాజ్యసభ స్థానాలకుగానూ 5 మంది బీసీలకు స్థానం కల్పించిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డిదేనన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముస్లిం మైనార్టీకి ఎమ్మెల్యే సీటు కేటాయించగానే రాద్ధాంతం చేసి పార్టీలో నుంచి వెళ్లారన్నారు. అయితే రాజ్యసభ పదవీకాలం ఇంకా ఉన్నా త్యాగం చేసి పార్టీ తరుపున నెల్లూరు ఎంపీగా పోటీ చేస్తున్న వేణుంబాక విజయసాయిరెడ్డి ఘన విజయం సాధిస్తారని ఆయన అన్నారు. తనకు రాజ్యసభ స్థానం ఆయన వల్లనే దక్కిందన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మైనార్టీలకు ఆరు శాతం రిజర్వేషన్లు కల్పిస్తే దానిని అడ్డుకుంటూ చంద్రబాబు కోర్టులో కేసు వేశారని, దీంతో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు ఖరారయ్యాయని, ఇలాంటి మోసగాడు చంద్రబాబు ప్రజలు నమ్మబోరని ఆయన అన్నారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డ మాట్లాడుతూ బీసీలు అంటే బ్యాక్ బోన్ లాంటి వారని, వారికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ముఖ్యంగా సచివాలయ వాలంటరీ వ్యవస్థతో లక్షలాది ఉద్యోగాలు సృష్టించి యువతకు ఆర్థిక స్వావలంబన కల్పించారని ఎందరో బీసీ యువకులు ప్రభుత్వ ఉద్యోగులు అయ్యారని ఆయన అన్నారు. ఇటీవల పలువురు ప్రలోభాలకు గురై పార్టీని వీడారని, అయినా వచ్చిన నష్టమేమిలేదన్నారు. అసలైన వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలే శక్తిలా తయారయ్యారని ఎమ్మెల్యే అన్నారు. ఏడాదికాలంలో ఆత్మకూరుకు రూ.60 కోట్లు నిధులు మంజూరు చేయించి పనులు చేయించడంతోపాటు ఏడీఎఫ్ ద్వారా పలు అభివృద్ధి చేశామన్నారు. నియోజకవర్గానికి ప్రత్యేక మేనిఫెస్టో తయారు చేసి ఆ మేరకు అభివృద్ధి చేస్తారన్నారు.మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ బీసీలకు సముచిత స్థానం కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బీసీలంతా సంఘటితంగా తయారై మద్దతు తెలపాలని కోరారు. నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో జనరల్ స్థానాల్లోనూ బీసీలను నిలబెట్టి గెలిపించిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేనన్నారు. అన్ని వర్గాలకు సంక్షేమాలు అందిస్తున్న సీఎం ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. ఎమ్మెల్యే. ఎంపీ స్థానాల్లో ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీసీలకు అధిక సీట్లు కేటాయించిన పార్టీ వైఎస్సార్సీపీయేనని ఆయన పేర్కొన్నారు. నెల్లూరు పార్లమెంటుకు విజయసాయిరెడ్డి, ఆత్మకూరు, ఉదయగిరి స్థానాల్లో మేకపాటి విక్రమ్రెడ్డి, మేకపాటి రాజగోపాల్ రెడ్డిలు ఘన విజయం సాధించనున్నారని ఆయన అన్నారు.

# నియోజకవర్గానికి తాగునీరు సాగునీరు అందించే ఆదుకోండి.

## ఆలూరుశాసనసభకు పోటీ చేసిన అభ్యర్థులకు వినతి.





ఆలూరు ఏప్రిల్ 27 వాస్తవ తెలంగాణ న్యూస్:-ఆలూరు నియోజకవర్గం పరిధిలోని దేవనకొండ మండలం లో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నిర్వహించిన అఖిలభారత రైతు మహా సభ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూపాలకులారా ప్రతిపక్ష నాయకులారా ఎమ్మెల్యేకి పోటీ చేసిన అభ్యర్థులారా ఆలూరు నియోజకవర్గం లో సాగునీటి సమస్యను తాగునీటి సమస్యను పరిష్కారం చేయండి ప్రాజెక్టు పూర్తి చేసి సాగునీరు అందించండిఇంటి స్థలము లేని దమ్మరజాతి నిరుపేదలకు ఇంటి స్థల జాగా ఇప్పించండి ఇండ్లు మంజూరు చేయించండి ఈ పేదలను ఆదుకోండి సిపిఐ యం. యల్ లిబరేషన్ పార్టీ ఆలూరు. నియోజకవర్గం కార్యదర్శి బోయ ముని స్వామి డిమాండ్ చేశారు.మండల కేంద్రమైన దేవనకొండలో సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ అఖిలభారత రైతు మహాసభ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశం ధర్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సీపీఐ ఎమ్మెల్యే విభరేషన్ పార్టీ ఆలూరు నియోజకవర్గం కార్యదర్శి బోయ మునిస్వామి మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం అత్యంత వెనుక ఉన్నటువంటి కరువు పీడిత ప్రాంతం అభివృద్ధికి నోచులే నోచుకోలేనటువంటి ప్రాంతం మెట్ట ప్రాంతం నిత్యం వలసలకు గురై రైతుల అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నటువంటి ప్రాంతం ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే పాలకవర్గం ప్రతిపక్షం అత్యంత సాగునీటి సమస్యలపై దృష్టి కేంద్రీకరించి నియోజకవర్గంలో ప్రాజెక్టు పూర్తి చేసి నియోజవర్గంలో తాగునీరు సాగునీరు అందించి రైతుల ఆదుకోవాలని వలసలు నివారించాలని రైతు ఆత్మహత్యలను జరక్కోకుండగా రైతును బతికించాలని వారు డిమాండ్ చేశారు ఆలూరు ప్రాంతంలో వేదవతి ప్రాజెక్టు నగర డోనా రిజర్వాయర్ మొలగవెల్లి దగ్గర రిజర్వాయర్ హంద్రీనీవా పిల్ల కాలువలు పూర్తిచేయాలని టమోటో జ్యూస్ పరిశ్రమను ఏర్పాటు చేయాలని జింకల పార్కును ఏర్పాటు చేయాలని ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థలు ఏర్పాటు చేయాలని నియోజకవర్గంలో అన్ని గ్రామాల మండలాలకు రోడ్డు సదుపాయం విద్య వైద్య సదుపాయాలు కల్పించాలని వారన్నారు అలాగే దేవనకొండ గ్రామములో గత 40 సంవత్సరాల పైబడి బ్రహ్మ రజాతి కులస్తులు అత్యంత నిరుపేదలు ఏమాత్రం ఆర్థిక అభివృద్ధి నోచుకోలేనటువంటి వాళ్ళు సెంటు భూమి జాగా లేనటువంటి పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఇంటి స్థలము ఇండ్లు మంజూరు చేయలేదని వాళ్ళని చిన్న చూపు చూడ్డం బతికి ఉన్నా లేనట్టే అని అనడం ఎన్నికల్లో మాత్రమే ఓటు కొరకు వాళ్లని ప్రార్థించడం జరుగుతుందని

# మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీళ్ల మధు కోసం ఊరు ఊర్లో ప్రచారం



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా శనివారం నాడు సదాశివపేట మండలంలోని ఆరూరు కోణాపూర్ నాగులపల్లి గ్రామాలలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రామ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీల మధుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఇంటింటి ప్రచారంలో భాగంగా మీ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలమదుకు వేయాలని కోరడం జరిగిందన్నారు కాంగ్రెస్ ని తప్ప ప్రజలు వేరే ఏ పార్టీని కూడా నమ్మే స్థితిలో లేరన్నారు కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల కోసమై అనేక పథకాలను ముందు ముందు గా చేపట్టబోతుందన్నారు కాబట్టి ఎంపీ అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్దన్న ఎంపీటీసీ శ్రీనివాస్ ఆశిర్ రెడ్డి కోనాపూర్ మాజీ సర్పంచ్ నాయి కోటి మధు బీసీ సంఘం మాజీ డైరెక్టర్ పట్నం సుభాష్ కాంగ్రెస్ మండల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# మే 1 నుంచి ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు



సంగారెడ్డి వాస్తు తెలంగాణ న్యూస్ ప్రతినిధి: మే 1, 2,7,8 తేదీలలో ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని కలెక్టర్ వల్ల క్రాంతి శనివారం ఒక ప్రకటనలో సిబ్బందికి కేటాయించిన అసెంబ్లీ నియోజకవర్గం శిక్షణ కార్యక్రమాలకు హాజరుకావాలని పేర్కొన్నారు శిక్షణకు హాజరుకాని ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.



## సంగారెడ్డి: గుర్తుతెలియని వృద్ధుడు మృతి.

సంగారెడ్డి వాసు తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీమానికి :సంగారెడ్డి పట్టణం స్థానిక గంజి మైదానంలో ఈనెల 24 నా సుమారు 60 సంవత్సరాల వయసు గల వృద్ధుడు ఓ తప్పి పడిపోయాడు. వెంటనే స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రిలో సిక్స్ నిమిత్తం తరలించారు. ఈనెల 26న ఉ దయం అతను శిక్ష పొందుతూ మృతి చెందాడు. అతని ఎవరైనా గుర్తిస్తే పట్టణ పోలీస్ స్టేషన్ 08455-276333 కు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని పట్టణ సీఐ భాస్కర్ సూచించారు.

# భారతదేశంలో మోడీవ్యతిరేక గాలి



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : దేశంలో మూడు వ్యతిరేక గాలివీస్తుందని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కార్యదర్శి వినయ్ కుమార్ అన్నారు. సంగారెడ్డి లోని సుందరయ్య భవన్లో ఆలు తిరగని పోరాట యోధులు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మతతత్వ రాజకీయాలు చేస్తూ బిజెపిని ఓడించాలని కోరారు కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మాణిక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం పేరిట కులం పేరిట రాజకీయాలు చేయడం మంచిది కాదని ఇది దేశానికి మోడీ చేస్తున్న వ్యతిరేక గాలి అని ఆయన విమర్శించారు పోరాట యోధులు ఎప్పుడైనా మతత రాజకీయాలను బంద్ చేసుకోవాలని ఆయన తెలిపారు బిజెపి అటువంటి మతకుల పార్టీలను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# సంగారెడ్డి జిల్లా నిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడిగా శివకుమార్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :జైరాబాద్ నియోజకవర్గం మొదంపల్లి మండలం బోనమ్మ పల్లెకు చెందిన శివకుమార్ను కిసాన్ మహోత్సవ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా శనివారం నియమించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులుగా నియమించిన జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు మల్లెపల్లి రాజేందర్ రెడ్డి గారికి ధన్యవాదములు తెలుపుతూ మోర్చ విభాగంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. రైతులు నామీద పెట్టుకుని నమ్మకాన్ని నేను ఎల్లవేళలా అందుబాటులో ఉండి బాధ్యతగా నిర్వహిస్తానని తెలిపారు.


# సంగారెడ్డి జిల్లా నిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడిగా శివకుమార్.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :జైరాబాద్ నియోజకవర్గం మొదంపల్లి మండలం బోనమ్మ పల్లెకు చెందిన శివకుమార్ను కిసాన్ మహోత్సవ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా శనివారం నియమించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులుగా నియమించిన జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు మల్లెపల్లి రాజేందర్ రెడ్డి గారికి ధన్యవాదములు తెలుపుతూ మోర్చ విభాగంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. రైతులు నామీద పెట్టుకుని నమ్మకాన్ని నేను ఎల్లవేళలా అందుబాటులో ఉండి బాధ్యతగా నిర్వహిస్తానని తెలిపారు.




# సంగారెడ్డి. మైనంపల్లితో పిఎంఆర్ భేటీ.



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా సదాశివపేట చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి మామిడి రాజు ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు భేటీ అయ్యారు వారు హైదరాబాదులో మర్యాదపూర్వ క%శీ%గా కలుసుకున్నారు పులిమామిడి రాజు ఇటీవలే కాంగ్రెస్లో చేరారు ఈ నీ పద్య%శీ%లో కాంగ్రెస్ సీనియర్ నేతలతో వరుసగా భేటీ అవుతున్నారు పులి మామిడి రాజు పాల్గొన్నారు

# మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ పట్టణంలో శనివారం రోజున మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు నీ గెలిపించాలని తూప్రాన్ పట్టణంలో పట్టణ అధ్యక్షుడు భూమన్నగారి జానకిరామ్ గౌడ్ ఆధ్వర్యంలో 12, 15 బూత్ లలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు జానకిరామ్ గౌడ్ , జనరల్ సెక్రెటరీ సంపత్ గౌడ్, పోతరాజు నాగరాజ్ , మధు , రాకేష్, కార్తీక్, మధుసూదన్, వినయ్, శ్రీశైలం, వంశీ. మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# కూచారంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూచారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి ,పాలాభిషేకం చేసి, మిఠాయిలు పంచి ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకల సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ మాట్లాడుతూ 23 సంవత్సరాల క్రితం గౌరవ తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత బిఆర్ఎస్ పార్టీని స్థాపించి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా గత పది సంవత్సరాల్లో బంగారు తెలంగాణ దిశగా అహిర్నశలు కృషి చేసి రాష్ట్రాన్ని దేశంలోనే అభివృద్ధి పథంలో నిలుపుకున్నామని, దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే చెందిందని తెలియజేశారు. వచ్చే నెలలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడం ద్వారా తెలంగాణ రాష్ట్ర హక్కులు కాపాడటం, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా నేరవేర్చేలా వారిపై ఒత్తిడి తీసుకొచ్చి ప్రజలకు న్యాయం జరిగేలా చూసే బాధ్యత బిఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్దుల కిష్టారెడ్డి, నాయకులు అనంతారం వీరేష్ గౌడ్, నాయిని నందు గౌడ్, అర్కల రమేష్ ముదిరాజ్, మెద్దు ప్రేమ్, అనంతారం నరేష్ గౌడ్, వంగాల మధు గౌడ్, యాడారం బిక్షపతి, వంగాల రవి, వంగాల శ్రీను, చింపుల మురళి, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు కోసం ఇంటింటా ప్రచారం



సదాశివపేట వాస్తవతెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా శనివారం సదాశివపేట మండలం ఆరూరు ,కోనాపూర్, నాగులపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి... ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడీల రాంరెడ్డి, మండలాధ్యక్షుడు సిద్దన్న, 6 గ్రామ సర్పంచ్ మధు, ఎంపీటీసీలు మమతా, శ్రీనివాస్, ఆత్మకూరు సర్పంచ్ గంగన్న, నాయకులు చింటూ గౌడ్, ఆశి రెడ్డి,మైనారిటీ నాయకులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా: సదాశివపేట పట్టణంలో. ఈరోజు పార్లమెంట్ బిజెపి అభ్యర్థి రఘునందన్ గెలిపించాలని సదాశివపేట బూత్ 181 ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో పాల్గొన్న. చంద్రశేఖర్ పాటిల్. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్. మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు



## సంగారెడ్డి జిల్లా విద్య అధికారికి జ్ఞాపక బహుకరణ.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ఓట్ల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు శనివారం జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఆయన కార్యాలయంలో కలిశారు. పాఠశాలలో ఇటీవల నిర్వహించిన అన్యువల్ డే వేడుకలకు సంబంధించి విద్యార్థి గారికి మేమేంటో అందజేస్తూ ఘన సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం రామకృష్ణారెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రామగుండం నియోజకవర్గం,పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండం నియోజకవర్గం గోదావరిఖని లోని బీజేపీ జనగామ మండలం 29వ డివిజన్ 81,82 పోలింగ్ బూత్ %జ్యూ% కాలనీ,%=జూూ% క్లబ్ ఏరియాలో బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ భారత ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది పోలింగ్ బూత్ అధ్యక్షులు కుమ్మరి మల్లేష్,నామగిరి బ్రహ్మం,ఆధ్వర్యంలో ప్రచారం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్,జిల్లా ఉపాధ్యక్షురాలు మాతంగి రేణుక,సీనియర్ నాయకులు కొమ్మ శ్రీనివాస్,బీజేపీ మాజీ మండల అధ్యక్షులు మామిడి సంపత్,అడ్డురి రాజేష్,నాయకులు పంగ రవి,చల్ల వేణు రెడ్డి,వడ్డేపల్లి సదానందం,దుబాసి లక్ష్మణ్ తోపాటు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకటరామిరెడ్డి విజయానికి కృషి చేయాలి



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామంలోని పులిగిల్ల ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి జిన్నారం గుమ్మడిదల మండలాలతో పాటు బొల్లారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ శ్రేణులతో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే జిఎంఆర్ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# నాగారం లో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవం



**మన మల్కాజ్గిరి మన రాగిడి రాగిడి లక్ష్మారెడ్డి నీ గెలిపించండి. ప్రచారం లో ఎంఎల్ఏ మల్లారెడ్డి.**

మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ లో 23వ ఆవిర్భవ దినోత్సవం సంధర్బంగా మల్కాజిగిరి ఎంఎల్ఏ మల్లారెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఎంపీ ఎన్నికలలో నాగారం మున్సిపాలిటీ లొ బిఆర్ఎస్ పార్టీ కి అత్యధిక మెజారిటీ తొ ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలిపించాలని కోరారు. ఎంపీ ఎన్నికల లో భాగంగా ఎంఎల్ఏ మల్లారెడ్డి,నాగారం మున్సిపాలిటీ చిరు వ్యాపారస్తులతో కలసి కేసీఆర్ పథకాలను వివరించి, కారు గుర్తికే ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ నీ గెలిపించలనీ కోరారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెళ్ళ శ్రీధర్,కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్,ఉపాధ్యక్షులు బండారి శ్రీకాంత్ యాదవ్ , యూత్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, సినీయర్ నాయకులు మోకు జగన్మోహన్ రెడ్డి, అన్నాంరాజు శ్రీనివాస్, కొమరావెల్లి సుధాకర్ రెడ్డి, కౌకుట్లా కృష్ణారెడ్డి, దాయకరావు,చిన్నాంరాజు సాయినాథ్ గౌడ్, శిలసాగర్ నరేందర్,కిస్తాన్నగారి లింగం నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్దా సంఖ్యలో పాల్గొని నాగారం మున్సిపాలిటీ లో కలియా తిరిగి మన లోకల్ అభ్యర్థి, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే రాగిడి లక్ష్మారెడ్డి గెలిపించలని ప్రచారం చేశారు.

## పీర్జాదిగూడ లో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ

# ఆవిర్భావ దినోత్సవం సంబురాలు





పీర్జాదిగూడ –వాస్తవ తెలంగాణ : బీఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీశ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో ముఖ్యఅతిథిలుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, అధ్యక్షులు బండారి రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు బండారి రవీందర్ పార్టీ జెండా ఆవిష్కరించి గులాబీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా 1,6,7,13,14,19 డివిజన్లలో జరిగిన జెండా ఆవిష్కరణ వేడుకలో పాల్గొని అనంతరం పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మల్కాజ్గిరి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ....ఏప్రిల్ 27, 2001 నాడు తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పుట్టి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, బంగారు తెలంగాణ నిర్మాణం కోసం పార్టీ అహర్నిశలు కృషి చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి, భారత రాష్ట్ర సమితిగా పరిణతి చెంది రైతుల కోసం, శ్రామికుల కోసం, కర్షకుల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం, పేద వర్గాల కోసం, వారి అభివృద్ధి కోసం.. పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లోనూ పార్టీ తెలంగాణ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటుందని తెలిపారు. పదేళ్ల పాలనలో అద్భుతమైన ప్రగతి ఫలాలు అందించి, పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్నో విజయాలు సాధించిందన్నారు .కాంగ్రెస్,బీజేపి పార్టీలు అమలు కానీ హామీలను ప్రచారం చేసి ప్రజలకు మోసంచేస్తున్నాయని దుయ్యపట్టారు. రైతు భరోసా ఎకరాకు రూ. 15,000, కౌలు రైతులకు ఎకరాకు రూ. 15,000, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12,000, వరి పంటకు క్వింటాలుకు రూ. 500 బోనస్,18 ఏళ్ళు దాటిన మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామన్నారు. ఇప్పటి వరకు ఇయ్యలేదు.ఆసరా పెన్షన్ రూ. 4000 కు పెంచుతామన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.4000 ఇస్తామన్నారు. 24 గంటల కరంటు ఇస్తామన్నారు.రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.200 యూనిట్ల వరకు కరంటు ఫ్రీ అన్నారు, రూ. 500 కు గ్యాస్ సిలిండర్ ఇస్తా అన్నారు.ఇందులో ఏది కూడా అమలు చేయడం లేదు. కాబట్టి దొంగ హామీలు ఇచ్చి మోసం చేస్తున్న కాంగ్రెస్, బీజేపి పార్టీలకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, కౌడే పోచయ్య, ఏనుగు మనోరంజన్ రెడ్డి,బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, జావీద్ ఖాన్,జగన్, వెంకన్న,మల్లం వెంకటేష్ గౌడ్,జిలాని పాషా, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, ఉద్యమ కారులు,మహిళలుతదితరులు పాల్గొన్నారు.

## ఏడు పదుల వయస్సు లోను తమ కుటుంబం ని నమ్ముకున్న ఉదయగిరి నియోజకవర్గం..



ప్రజానికం కి మంచి చేయాలి అన్న తపన తో మండుటెండలో మేకపాటి రాజ గోపాల్ రెడ్డి ఎన్నికల ప్రచారం...

అభిమాన నేత కి అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్న ప్రజలు


ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి మండలం బిజ్జంపల్లి, లింగ నాయుడు పల్లి, అన్నం పల్లి గ్రామాలలో శనివారం ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి గారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన కి ప్రజలు గడప గడపన హారతులు తొ స్వాగతం పలికి విజయ తిలకం దిద్ది ఆశీర్వదిస్తున్న మహిళలు, ప్రజలు..మంచి చేసిన జగనన్న ప్రభుత్వం ని కొనసాగించుటకు మే 13 న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేకపాటి రాజ గోపాల్ రెడ్డి అను నన్ను, ఎంపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డి గారిని రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరిన ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గానుగపెంట ఓబుల్ రెడ్డి ఆర్లప డియ సర్పంచ్ తిరుపతి రెడ్డి కొటాలపల్లి సొసైటీ అధ్యక్షులు రమణారెడ్డి మూలే వినయ్ కుమార్ శ్రీజర్ల సుబ్బారెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## రైతులు పంట అవశేషాలనుతగలబెట్టవద్దు



వాస్తవ తెలంగాణ – కూసుమంచి : రైతు సోదరులు పంట అవశేషాలు తగలబెట్టవద్దు : ఈరోజు మల్లాయిగూడెం గ్రామంలోని వరి పంట అవశేషాలను తగలబెట్టిన పంట క్షేత్రాలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పంట కోతలు పూర్తయిన తర్వాత మిగిలిన అవశేషాలను అక్కడక్కడ తగలబెట్టడం గమనించడం జరిగిందనీ, ఈ విధంగా చేయడం వలన భూమిలో ఉన్న ఉపయోగకరమైన సూక్ష్మజీవులు చనిపోవడమే కాకుండా సేంద్రియ కర్బనం కూడా దెబ్బతింటుందని తెలియజేశారు.ఈ విధంగా తగలబెట్టడం ద్వారా వాతావరణ కాలుష్యం పెరగడంతోపాటు భూమి యొక్క భౌతిక స్థితి కూడా దెబ్బతింటుంది.కావున రైతు సోదరులు పంట అవశేషాలు తగలబెట్టకుండ భూమిలో కలియదున్నాలి. ఇలా చేయటం వలన భూమిలో సేంద్రియ పదార్థం పెరిగి నేల గుల్లబారుతుంది. వరి పంటలో ఒక ఎకరంలోని పంట అవశేషాలను నేలలో కలియదున్నడం ద్వారా 36.8% కార్బన్,నత్రజని 1% ,భాస్వరం 0.06% భూమిలో కలుస్తుంది. అదే విధంగా ఒక ఎకరంలోని వరి పంట అవశేషాలను కాల్చడం ద్వారా 920-1380 కేజీల సేంద్రియ కర్బనం,25-3 7.5 కేజీల నత్రజని,1.5 -2.25 కేజీల భాస్వరం ,62.5-93.75 కేజీల పొటాష్ గాలిలో కలిసిపోతుందని తెలియజేశారు.కావున రైతులు పంట అవశేషాలను తగలబెట్టకుండా భూమిలో కలియదున్నాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి రామడుగు వాణి, రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను ప్రక్షాళన చేయాలి - కొడారి వెంకటేష్



రామన్నపేట – వాస్తవ తెలంగాణ న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలను ప్రక్షాళన చేసి, విద్యార్థులకు, గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన ఆహారం అందించాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో శనివారం గర్భిణీ కి అందించిన ఆహారంలో ఈగలు పడి చనిపోయి ఉండడం, అంగన్వాడీ కార్యకర్తల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఇలాంటి సంఘటనలు జిల్లాలో అనేకం జరుగుతున్నాయని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గత నెలలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కేమెరాలు ఏర్పాటు చేయాలని, అంగన్వాడీ కార్యకర్తలకు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని సూచించారని వెంకటేష్ గుర్తు చేశారు. అధికారులు వెంటనే ముఖ్యమంత్రి సూచనలు అమలు చేసి, పసి పిల్లలకు, తల్లులకు, గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## జగన్ ఇచ్చిన పథకాలు ఎవరు ఇవ్వలేరు మేకపాటి రాజగోపాల్ రెడ్డి



ఉదయగిరి – వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి మండల పరిధిలోని కొండకింద పల్లెలలో బనగానపల్లి పంచాయతీ బిజ్జంపల్లి పంచాయతీ పుల్లాయపల్లి పంచాయతీ శకునాలపల్లి పంచాయతీలలో శనివారం వైఎస్ఆర్సిపి నాయకులు వైసిపి అసెంబ్లీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పథకాలు దేశంలో ఏ వ్యక్తి కూడా ఇవ్వలేదని తెలిపారు వచ్చే ఎన్నికల్లో ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ గానుపంట ఓబుల్ రెడ్డి జెడ్పిటిసి రామాంజనేయులు మాజీ కొటాలపల్లి సొసైటీ అధ్యక్షులు వినయ్ రెడ్డి సేజర్ల సుబ్బారెడ్డి కొటాలపల్లి సొసైటీ అధ్యక్షులు రమణారెడ్డి వక్స్ బోర్డ్ డైరెక్టర్ ఘుడియల్సి ఎస్థాని ఉదయగిరి ఉపసర్పంచ్ ముత్తుజ హుస్సేన్ హక్కుల రెడ్డి నరసింహారెడ్డి శకునాలపల్లి సర్పంచ్ కల్లూరు వెంకటేశ్వర రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

### ఏడు పదుల వయస్సు లోను తమ కుటుంబం ని నమ్ముకున్న ఉదయగిరి నియోజకవర్గం ప్రజానికం కి మంచి చేయాలి అన్న తపన తో మండుటెండలో మేకపాటి రాజ గోపాల్ రెడ్డి ఎన్నికల ప్రచారం...

### అభిమాన నేత కి అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి మండలం బిజ్జంపల్లి, లింగ నాయుడు పల్లి, అన్నం పల్లి గ్రామాలలో శనివారం ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి గారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన కి ప్రజలు గడప గడపన హారతులు తొ స్వాగతం పలికి విజయ తిలకం దిద్ది ఆశీర్వదిస్తున్న మహిళలు, ప్రజలు..మంచి చేసిన జగనన్న ప్రభుత్వం ని కొనసాగించుటకు మే 13 న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేకపాటి రాజ గోపాల్ రెడ్డి అను నన్ను, ఎంపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డి గారిని రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరిన ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గానుగపెంట ఓబుల్ రెడ్డి ఆర్లప డియ సర్పంచ్ తిరుపతి రెడ్డి కొటాలపల్లి సొసైటీ అధ్యక్షులు రమణారెడ్డి మూలే వినయ్ కుమార్ శ్రీజర్ల సుబ్బారెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## కంఠమహేశ్వర స్వామి ప్రతిష్టా కార్యక్రమములో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం వాస్తవ తెలంగాణ:ఖమ్మం జిల్లా: ఖమ్మం నగరంలోని 15 డివిజన్ పుట్టకోట గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంఠమహేశ్వర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కంఠమహేశ్వర గౌడ సంఘం ఆధ్వర్యంలో పుట్టకోటలో ఏర్పాటు చేశారు. కాటమయ్య విగ్రహ ఏర్పాటు కారణంగా డివిజన్ మొత్తం పండుగ వాతావరణం నెలకోంది. కాటమయ్య విగ్రహ ఏర్పాటు చేయడం తనకు చాలా సంతోషంగా ఉందని అందరూ కంఠమహేశ్వర దీవెనలతో ప్రజలందరూ చల్లగా ఉండాలని తుమ్మల ఆకాంక్షించారు. కాటమయ్య విగ్రహ ఏర్పాటు సందర్భంగా ఖమ్మం నగరంలోని మారు మూల ప్రాంతాల నుండి పుట్టకోటకు లో తండోప తండాలుగా ప్రజలు తరలి వచ్చారు. కంఠమహేశ్వర విగ్రహ ఏర్పాటుకు వచ్చిన ప్రజలందరికీ గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సైదారావు, కంఠమహేశ్వర గౌడ సంఘం వారి కమిటీ సభ్యులు సమస్యలు గౌడ్ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## అనాథ ఆశ్రమంలో పండ్లు పంపిణీ

రామన్నపేట–వాస్తవ తెలంగాణ న్యూస్ : నల్లగొండ మండలం కొత్తపల్లికి చెందిన పెరిక లింగమ్మ 7 వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం వారి కుమారులు పెరిక అశోక్, పెరిక మధు పానగల్లోని చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ పండ్లు పంపిణీ చేశారు. తమ తల్లి సామాజిక సేవలో ఎప్పుడు ముందుండాలని చెబుతుండే వారని, ఆమెను స్ఫూర్తిగా తీసుకొని పండ్లు, మజ్జిగ, మంచినీళ్లు పంపిణీ చేశామని తెలిపారు. రవి, దినేష్, కిరణ్, రాజేష్, రాజు, సూర్య పాల్గొన్నారు.

## క్రైస్తవులంతా పట్నం సునీత మహేందర్ రెడ్డికి మద్దతు



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజ్గిరి ఆనంద్ బాగ్ మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఉన్న చర్చి పాస్టర్లతొ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది రానున్న పార్లమెంట్ ఎన్ని కలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి మద్దతు తెలిపాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా క్రిస్టియన్ పాస్టర్లు మాట్లాడుతూ ఇండిపెండెంట్ చర్చిలను రెగ్యులరేషన్ చేయాలని క్రిస్టియన్స్ కమిటీకి బిల్డింగ్ ఏర్పాటు చేయాలని క్రైస్తవుల సమాధుల కోసం స్థలము ఇచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు పిలీఫ్,ఇస్సాక్రాజు, సాధుజోషఫ్, మణి, సర్వనన్, శామ్యూల్, పద్మారావు, జాన్ పాల్, బెన్ హార్, శ్రీనివాస్ రావు,ఆనంద్ రావు, స్వీటీ, నాయకులు జి ఎన్ వి సతిష్ కుమార్,బి కే శ్రీనివాస్,సంతోష్ రాందాస్, జీడీ సంపత్ గౌడ్,వినోద్ యాదవ్,పంజా శ్రీనివాస్ యాదవ్,కన్నా,పార్థసారథి,సందీప్ గౌడ్,ఫరీద్,శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు

Publisher,Owner by:CHINTHALA RAMAKRISHNA,H.No.9-17/2A Mandal,: GUMMADIDLA Dist:SANGAREDDY,T.State 502313.
Editor:CHINTHALA RAMAKRISHNA,Printer :MALLIKARJUNANAGAR.D.No.465/1Mandal,:GUMMADIDLA Dist: SANGAREDDY, TS,.RNI NO:TELTEL/2022/81794.Phone :8499902850